
## గ్రామాభివృద్ధికి సహకరించండి.. సర్పంచ్ రామలింగరాజు..

అంబాజీపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త : అంబాజీపేట మండలం వైనతేయ నదీ పరివాహక ప్రాంతంలోని తొండవరం గ్రామాభివృద్ధికి సహకరించాలని తొండవరం గ్రామ సర్పంచి పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు) ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబును కోరారు. గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తొండవరం గ్రామంలో చేపట్టిన తొలిరోజు కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిట్టిబాబును సర్పంచ్ దొరబాబు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు సర్పంచ్ ఇంటికి వెళ్లారు. దీంతో ఎమ్మెల్యే చిట్టిబాబును సహకారంగా ఆహ్వానించి కాసేపు ముచ్చటించి, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే చిట్టిబాబుతో పాటు ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు జెడ్పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి వైసిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు



లను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడు వెన్నపు రాంబాబు, గోసంగి స్వామి, కేతా రాజు తదితరులు ఉన్నారు.

## రామన్నగూడెం పునరావాస కాలనీల్లో సౌకర్యాల ఊసేలేదు -శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్

వి. ఆర్. పురం, అక్టోబర్ 13,ప్రభాతవార్త : మండలంలోని చొక్కనపల్లి, కొల్లూరు, పోచవరం, తుమ్మిలేరు గ్రామాల్లోని పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితులకు, ఏలూరు జిల్లా, బుట్టాయిగూడెం మండలం, రామన్నగూడెం గ్రామంలో నిర్మించిన పునరావాస కాలనీల్లో, సౌకర్యాల ఊసేలేదని శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ఆరోపించారు. గురువారం శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్ ఆద్వర్యంలో పై నిర్వాసిత గ్రామాలకు చెందిన కాలనీల లబ్దిదారులు రామన్నగూడెం లోని తమ కాలనీలను పరిశీలించారు. నాలుగు గ్రామాల్లోని గిరిజనుల కోసం 522 కాలనీలు నిర్మాణం చేపట్టగా, వాటిలో 150 కాలనీలు ఇంకా నిర్మాణ పనులే పూర్తికాలేదని సంతోష్ కుమార్ అన్నారు. అదే విధంగా సంభందిత కాలనీల్లో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణపనులు కనీసం మొదలపెట్టలేదన్నారు. అంగన్ వాడి



కేంద్రం, పాఠశాల భవన నిర్మాణాలు ఇంకా నిర్మాణ దశలోనే ఉ న్నాయన్నారు. మంచి నీటి కుళాయిలు ఇప్పుడే శిధిలవస్తలో ఉ న్నాయన్నారు. ముంపు గ్రామాల్లోని నిర్వాసితులను ఖాళీ చేపించటం కోసం అధికారులు చేస్తున్న హడావిడి, పునరావాస కాలనీలు పూర్తిచేపించటంలో కనిపించటం లేదని సంతోష్ కుమార్ అన్నారు. పునరావాస కాలనీల్లో సకాలంలో సౌకర్యాలు పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తోడం రాజు, ముంపు గ్రామాల నిర్వాసితులు పాల్గోన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.. ఎమ్మెల్యే కొండేటి..

అంబాజీపేట,అక్టోబర్ 13, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమం కోసమే వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని, వాలంటరీ,సచివాలయ వ్యవస్థల ద్వారా నేరుగా ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చామని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని తొండవరం గ్రామంలో మొదటిరోజు గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరినీ వలంటరీ, సచివాలయ వ్యవస్థల ద్వారా గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందజేస్తున్నామన్నారు. ప్రతీ గడపకూ వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకోవడానికే గడప గడపకూ-మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన సంక్షేమ పథకాల పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్ కొర్లపాటి కోటబాబు, ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, వైసీపీ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వాసంశెట్టి చినబాబు,నాగవరపు నాగరాజు, వైసీపీ గ్రామ



శాఖ అధ్యక్షుడు వెన్నపు రాంబాబు, నాయకులు పేరి శ్రీను,అప్పన శ్రీను, వాసంశెట్టి పెదబాబు,పేరాబత్తుల కొండలరావు, మద్దింశెట్టి పుల్లయ్య నాయుడు, మైలా ఆనందరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, మద్దింశెట్టి మల్లిబాబు, నాగాబత్తుల శ్రీనివాస్, కేతా రాజు,వాసర్ల మరిడి, దొమ్మేటి దుర్గారావు, కోట విజయరాజ్, గోసంగి స్వామి, పంచాయతీ కార్యదర్శి వి.లక్ష్మీపతి, ఉపాధి ఏపీవో అడపా శ్రీవెంకటకృష్ణ, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు..

## పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలి..

అంబాజీపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త : లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ ఎల్ ఐ సి ఏజెంట్లు ధర్నా చేపట్టారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఫెడరేషన్(లియాపి)జాయింట్ యాక్షన్ పిలుపు మేరకు అమలాపురం ఎల్ఐసి బ్రాంచ్ యూనియన్ కోశాధికారి కొల్లు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నా మూడో రోజుకు చేరుకుంది. ఇన్సూరెన్స్ భీమా రంగంలో ఐ ఆర్ డి ఐ ఏ తీసుకొస్తున్న పెనుమార్పులను వ్యతిరేకిస్తూ నినాదాలు చేసారు. పాలసీ ప్రీమియంలపై జిఎస్టిని రద్దు చేయాలని,పాలసీలపై తీసుకున్న రుణాలపై వడ్డీ రేట్లు తగ్గించాలని,పాలసీదారులకు ఇన్సూరెన్స్ సంస్థ మెరుగైన సేవలు అందించాలని, ఏజెంట్స్ కు గ్రాడ్యుటీ గ్రూప్ ఇన్సూరెన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ 'రెస్ట్ డే' ను పాటించారు. జరిగినది. ఈ ధర్నా కార్యక్రమం శుక్రవారం వరకు కొనసాగుతుందని,పాలసీ దారులు యూనియన్ కి



సహకరించాలని అమలాపురం బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు సుందరినీడి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ ఏజెంట్స్ బి.ఎస్.ఎల్.మల్లేశ్వర రావు,వై.యస్. ఆర్.మూర్తి,మట్టపర్తి యేసుదాన్,కె.వి.వి.సత్యనారాయణమూర్తి, కాదంబరి కామేశ్వరరావు,గుర్రాల శ్రీనివాస్,కామాడి ధర్మారావు, కుసుమ వెంకటేశ్వరరావు, రొక్కాల శ్రీనివాసరావు,కడలి శ్రీనివాసరావు,నెల్లి ప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుండి ఆర్థిక సమీకృత కార్యక్రమాలపై గ్రామసభలు

రౌతులపూడి,అక్టోబర్ 13( ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆర్థిక సమీకృత కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయటానికి దేశంలో ఏడు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ఆయా పథకాల అర్హుల ఎంపికకు వివిధ శాఖల సమన్వయంతో బ్యాంకు శాఖాధికారులు ఈ నెల 15 నుండి నవంబర్ 26 వరకు గ్రామ సభలు నిర్వహిస్తారని ఎండో యం గోవింద్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వం సూచించిన 9 ప్రాధాన్యత అంశాలపై వాలంటీర్ ద్వారా సర్వే చేయించి సంబంధిత బ్యాంకు శాఖ అధికారులకు అందజేయుటకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన సూచించారు. ఈ గ్రామ సభలకు ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు.



## నరేంద్ర అరెస్ట్ దివాళాకోరు తనానికి నిదర్శనం



అయినవిల్లి, అక్టోబర్ 13 ( ప్రభాత వార్త ) : తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపు నరేంద్ర అక్రమ అరెస్ట్ ప్రభుత్వ దివాళాకోరు తనానికి నిదర్శనమని ఆ పార్టీ హెచ్.ఆర్డీ సభ్యుడు నేదునూరి వీర్రాజు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వం గత కొంత కాలంగా మీడియా గొంతు నొక్కాలని విశ్వప్రయత్నం చేస్తుందని , మీడియా గొంతు నొక్కడం ప్రభుత్వ తరం కాదని తెలిపారు. మీడియాకు సమాచారం అందించే వారిపై ప్రభుత్వం కక్ష పూనిందని తెలిపారు. దానిలో బాగంగానే తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపు నరేంద్ర అరెస్ట్ అని తెలిపారు. ప్రశ్నించే ప్రతీగొంతు గోషా మీడియాకు తెలియపర్చే బాద్యత నిర్వహిస్తున్న నరేంద్ర అక్రమ అరెస్టు దుర్మార్గమైన చర్యగా ఆయన విమర్శించారు. అధికార మదం దించి వైసీపీ పార్టీని బంగాళా కాతంలో కలిపేయడానికి సిద్దంగా ఉన్నామని వీర్రాజు అవహేళన చేసారు.

## విద్యార్థులకు ఉచిత బస్ పాసుల పంపిణీ మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు ఆర్థిక సహాయంతో

గోకవరం, అక్టోబర్ 13 ప్రభాత.వార్త : విద్యార్థులకు ఎంతో ఉ పయోగపడే బస్సు పాసులను తన సొంత ఖర్చుతో ఏర్పాటు చేసినట్లు టీడీపీ మాజీ జడ్పీటీసీ పాలూరి బోసుబాబు తెలిపారు.. గురువారం గోకవరం మండలం మల్లవరం హై స్కూల్ కి ఉచిత బస్సు పాసులు పంపిణీ చేసినట్లు చెప్పారు..టీడీపీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేరుతో మల్లవరం హైస్కూల్లో పాలూరి బోసు బాబు ఆర్థిక సహాయంతో బస్సు పాస్ లో ఇవ్వడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఆర్టీసీడిపో యాజమాన్యం,. మార్కెటింగ్ సూపర్వైజర్ ఎంఎంఎస్ నారాయణ కామరపు శ్రీనివాస్ డ్రైవర్ మరియు. మల్లవరం సర్పంచ్ లక్ష్మి అర్జున్ రావు, వైస్ ప్రెసిడెంట్ లంక శ్రీను, హై స్కూల్ చైర్మన్



నాగలక్ష్మి వీరబాబు, హై స్కూల్ హెడ్ మాస్టర్ , ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారని తెలిపారు..

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ పాల్గొన్న ఎమ్మెల్యే గొల్లపల్లి

యానం అక్టోబర్13 ప్రభాతవార్త: యానం నియోజకవర్గం యానాం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం యువ ఉత్సవ్-2022, యువ సంవాద్-ఇండియా ఏ 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక చిల్డ్రన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. యానాంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనేవిధంగా కృషి చేయనున్నట్టు తెలిపారు. విద్యాపరంగా పలు సదుపాయాలు కల్పించనున్నట్టు తెలిపారు. అలాగే పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణా రావు, ప్రాంతీయ పరిపాలనాధికారి అమన్ శర్మ, ఎస్పీ బాలచంద్రన్, నెహ్రూ యువకేంద్రం ప్రతినిధి గోఫి తదితరులు ప్రసంగించారు. ఆయా పాఠశాలలు విద్యార్థినీ, విద్యార్థులు వివిధ నృత్యాలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు అందరినీ




అలరించాయి. యువ ఉత్సవ్ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, నృత్య పోటీ లను నిర్వహించారు. ఈ పోటీలలోని విజేతలకు ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ ప్రశంసా పత్రాలను, మెమెంటోలను అందజేశారు. సీఐ గూటం శివ గణేష్, ఉ పాధ్యాయులు, పాఠశాలలకు చెందిన విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మన్యం లో గిరిజన యువత కు మెగా జాబ్ మేళా 15 సంస్థలతో జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

రంపచోడవరం సెప్టెంబర్ 13 ప్రభాత వార్త : ఈ నెల 21వ తేదీన మారేడుమిల్లి లో గల యువ శిక్షణ కేంద్రం ప్రాంగణంలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నామని ఈ జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కోరారు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, అమర్ రాజ బేటరీస్, అపోలో ఫార్మసీ, మథర్ అండ్ ఫాథర్ నర్సింగ్ సర్వీసెస్, వరుణ్ మోటార్స్, మోహన్ స్పింటెక్స్, సుభాగ్రుహ ప్రాజెక్ట్స్, ముత్తూట్ ఫైనాన్సు, అస్ట్రో టెక్ స్టీల్స్, బ్లూ స్టార్ క్లైమేటెక్, డి మార్ట్, సెంట్రల్ ఫార్మసీ, రిలయన్సు జియో, డిక్షన్ ఇండియా, మొదలగు 15 సంస్థలు పాల్గొంటున్నాయని, వాటి ద్వారా 915 ఖాళీలు భర్తీ చేయటం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు ఆసక్తి గల 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీ తో పాటు ఏదైనా డిగ్రీ పాసైన, 18 నుండి 30 సంవత్సరాల వయసు గల యువతీ యువకులు www.apssdc.ఇన్ అనే వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్ తో పాటు ఆంధ్ర ప్రదేశ్ లో ఏ ప్రాంతంలోనైనా పని చేయాల్సి ఉంటుందని, వారి అర్హతలు, ఎంపికైన సంస్థ ఆధారంగా రూ.7,500 నుండి రూ. 40,000ల వరకు జీతం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. జాబ్ మేళాకు హాజరయ్యేవారు వారి దరఖాస్తు, విద్యార్హతల జిరాక్స్ ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావాలని, ఇతర వివరాలకు 99888 53335, 63046 34447 నంబర్లలో సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

## సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గా మట్ల వాణిశ్రీ పల్లపు వెంకట్

చింతూరు ప్రభాతవార్త అక్టోబరు:13 : చింతూరు లో జరిగిన సి ఐ టి యు ప్రథమ మహాసభలో సి ఐ టి యు జిల్లా అధ్యక్షులుగా మట్ల.వాణిశ్రీ కార్యదర్శిగా పల్లపు.వెంకట్, లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. తొమ్మిది మందితో కమిటీ సభ్యులు గా పి టి దాసు కొమరం చెల్లాయమ్మ కట్టమూరి వీరబాబు రాణి రాజేశ్వరి టి శ్రీను పొడియం సావిత్రి. బీరబోయిన ధనేశ్వరి గొల్లలసురేష్ కారం.రాములమ్మను ఉన్నారు. సహాయ కార్యదర్శిగా పుణ్యం సత్యనారాయణ కొమరం పెంటయ్య బత్తిన నిర్మల కళ్యాణ్ కోట రమణ ఉపాధ్యక్షులుగా దేగల మాధవరావు పొడియం లక్ష్మణ్ కోశాధికారిగా హరినాథ్ ఎన్నికైనారు.



## మోతుగూడెం పోలీసుల ఆధ్వర్యంలో గంజాయి పట్టివేత

మోతుగూడెం ప్రభాతవార్త అక్టోబర్బీ13 అల్లూరి సీత రామరాజు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సతీశ్ కుమార్ వారికి రాబడిన సమాచారం మేరకు చింతూరు సబ్-డివిజన్ ఏ ఎస్.పి. కె.వి. మహేశ్వర రెడ్డి వారి ఆదేశాల మేరకు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అప్పల నాయుడు గారి పర్యవేక్షణ లో మోతుగూడెం సబ్-ఇన్స్పెక్టర్ వి.సత్తి బాబు తన సిబ్బంది తో కలిసి లక్కవరం జంక్షన్ వద్ద వాహనాల తనికి చేస్తుండగా మోతుగూడెం వైపు నుండి నల్గొండ జిల్లా లో వున్న నకెరకల్ కు సిఫ్ట్ డిజైర్ కారులొ ఒక ప్లాస్టిక్ బ్యాగ్లలో తరలిస్తున్న 25 కేజి ల గంజాయిని పట్టుకోవడం జరిగినదని దీని విలువ 75 వుంటుందన్నారు తెలంగాణా రాష్ట్రం నకు చెందిన పొడిశెట్టి.రామకృష్ణ, గుణదల.విజయ్ కుమార్ లను అరెస్ట్ చేసామన్నారు. ముద్దాయిల కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. అల్లూరికోట కి చెందిన మరొక



ముద్దాయి పరారి లో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్సై పట్టాభి రామయ్య హెడ్ కానిస్టేబుల్ రవిచంద్ర, సోమరాజు కానిస్టేబుల్స్ శివ ప్రసాద్ మరియు ఏ. ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాకు అప్పగించండి నలబైఐదు రోజుల్లో పూర్తిచేస్తా- బర్ల

సీతానగరం అక్టోబర్ 13 ప్రభాతవార్త : మండలంలో ప్రధాన రహదారి నిర్మాణం నలబై ఐదు రోజుల్లో పూర్తిచేస్తానని బర్ల బాబూరావు అన్నారు. రహదారి నిర్మాణంలో జరుగుతూన్నా జాప్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎందుకు అంత నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో అనేక రహదారులు తవ్వి వదిలేయడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు. ప్రజాప్రతినిధులుగా ముగ్గురు పనిచేస్తామనిచెప్పి కనీసం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ప్రధాన రహదారి మీరు కాంట్రాక్టర్ కి ఇచ్చారా లేక ఎవరికి ఇచ్చారో తెలపాలని అన్నారు. ప్రయాణీకులు ముగ్గళ్ల వరకూ ఒక బస్ అక్కడినుంచీ మరో బస్ ఎక్కి కొంతదూరం నడిచి ఇంటికి చేరుకోవడానికి ఇరవై నాలుగు గంటలు పడుతుందని అత్యవసర పరిస్థితి ఏర్పడితే పరిస్థితి ఏమిటని అన్నారు. రహదారి నిర్మాణంపై స్పష్టతలేని ప్రకటనలు చేసి ప్రజలను అయోమయ్యానికి గురిచేయొద్దని అన్నారు. రహదారి నిర్మాణం



తనకు అప్పగించాలని కేవలం నలభైఐదు రోజుల్లో పూర్తిచేసి శభాస్ అనిపించుకుంటానని లేనిచో నియోజకవర్గం వదిలేస్తానని లేదా తక్షణమే మీరు పూర్తిచేయాలని బర్ల బాబూరావు అన్నారు.

# బీవీఆర్‌ను అభినందించిన సీఎం జగన్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమలులోనూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరికి సూచించారు. గురువారం సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో బీవీఆర్ కలిశారు. ఈ సందర్భంగా బీవీఆర్‌కు సీఎం జగన్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఆవిర్భాం నుంచి బీవీఆర్ ఎంతో సేవలందించారని సీఎం జగన్ బీవీఆర్‌ను అభినందించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# కేసులు పరిష్కరించి భాదితులకు న్యాయం చేయండి:ఎస్పీ



ప్రభాతవార్త-ఏలూరు : ప్రతి పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరిత గతిన పరిష్కరించి భాదితులకు న్యాయం చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆదేశించారు. గురువారం ఏలూరు లోని డి పి ఓ కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా లోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం, నూజివీడు సబ్ డివిజన్ల డిఎస్పీ లు, సీఐలు, ఎస్ఐ లతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న ఎన్ బి డబ్యు కేసులు అమలు చేయాలి అని, దర్యాప్తులో ఉన్న కేసులలో అధికారులు అలసత్వం లేకుండా దర్యాప్తును వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది నవంబర్ 1వ తేదీన నిర్వహించే మెగా లోక్ అదాలత్ ను పురస్కరించుకుని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న రాజి చేయ తగిన కేసులలో ఫిర్యాదుదారులకు రాజీ చేసే కేసులలో కౌన్సిలింగ్ ను నిర్వహించి, మెగా లోక్ అదాలత్ లో కేసు రాజీ చేసుకొనే విధంగా ప్రతి రోజూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సిలింగ్ కార్యక్రమము లను నిర్వహించాలన్నారు. అదే విధంగా ఫిర్యాదుదారులు కూడా ఏదైనా సమస్య పరిష్కారానికి రాజీయే ఉత్తమమైన మార్గమని కక్షిదారులు తెలుసుకోవాలని, చిన్న చిన్న విషయాలపై ప్రజలు కోర్ట్ ల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూ కాలయాపన మరియు డబ్బును వృధా చేసుకోవద్దని హితవు పలికారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్ ను ఫిర్యాదు దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నకు అదనపు ఎస్పీ అడ్మిన్ & స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ కె.చక్రవర్తి, ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేణు బాబు పై హత్యాయత్నం కేసులో 8 మంది అరెస్ట్



పోడూరు, అక్టోబర్-13, ప్రభాతవార్త: పెనుమంట్ర జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని భర్త మార్టేరుకు చెందిన వైఎస్ఆర్సిపి నేత, మార్టేరు ఉప సర్పంచ్ కర్రి వేణుబాబుపై ఈనెల 6 వ తేదీన సాయంత్రం పోడూరు మండలం పండిత విల్లూరు గ్రామ శివారులోని కట్లమ్మ తాడి సమీపంలో జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో మొత్తం 9 మంది నిందితులు కాగా రెండవ నిందితుడు పరారీలో ఉన్నాడు. కేసు వివరాలను నరసాపురం డిఎస్పీ పి నాగేశ్వరరెడ్డి గురువారం పోడూరు పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. పోలీసుల అరెస్టు చేసిన వారిలో పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం గ్రామానికి చెందిన పోతం శెట్టి హరీష్ రెడ్డి(శ్రీహరి రెడ్డి)(52), నత్తరామేశ్వరం గ్రామానికి చెందిన కర్రి సాయి చంద్ర రెడ్డి(23), గుంటూరు జిల్లా బాపట్ల మండలం శృంగారపు గ్రామానికి చెందిన గార్లపాటి చంద్రశేఖర్(25), బాపట్ల టౌన్ కి చెందిన దోనేపూడి మాణిక్యరావు(25), మార్పు వెంకటరత్నం(27), ఆర మల్ల చిట్టి రాజు(24), గుంటూరు వికాస్ కుమార్(32), అత్తిలి మండలం బల్లిపాడు గ్రామానికి చెందిన కాళ్ల రవితేజ(32) ఉన్నారు. కాగా కేసులో 2వ ముద్దాయి అయిన పోతంశెట్టి మల్లికార్జున రెడ్డి పరారీ లో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధమ ముద్దాయి అయిన పోతంశెట్టి హరీష్ రెడ్డి (శ్రీహరి రెడ్డి)గతంలో తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు డిఎస్పి తెలిపారు. అతను చాలా కాలం నుంచి దుబాయిలో ఉంటూ డబ్బు సంపాదించాడు. శ్రీహరి రెడ్డి దాదాపు 8 కోట్ల రూపాయలు, దాదాపు 2 కోట్ల విలువైన బంగారం కొంతకాలం కిందట వేణుబాబు బావమరిది అయిన వెలగల చిరంజీవి రెడ్డికి అప్పుగా ఇచ్చాడు. 8 నెలల కిందట చిరంజీవి రెడ్డి మృతి చెందారు. అప్పటినుంచి శ్రీహరి రెడ్డి, అతని సోదరుడు పోతంశెట్టి మల్లికార్జునరెడ్డిలు చిరంజీవి రెడ్డి తీసుకున్న అప్పు చెల్లించాల్సిందిగా చిరంజీవి రెడ్డి బావ అయిన వేణుబాబును బెదిరిస్తున్నారు. అయితే అందుకు వేణుబాబు నిరాకరించారు. శ్రీహరి రెడ్డి ఈ మధ్య దుబాయ్ నుంచి తిరిగి వచ్చాడు. శ్రీహరి రెడ్డి ,అతను సోదరుడు మల్లికార్జున రెడ్డి చిరంజీవి రెడ్డి కి ఇచ్చిన అప్పు రాబట్టాలని పన్నాగం పన్నారు. చిరంజీవి రెడ్డి బావ అయిన వేణు బాబును కిడ్నాప్ చేసి , ఆయనను గట్టిగా బెదిరించి ఆస్తి కాగితాలపై సంతకాలు చేయించుకోవడం ద్వారా తమ అప్పును రాబట్టుకోవాలనీ, ఒకవేళ వేణుబాబు నిరాకరించినట్లయితే ఆయనను హత్య చేయాలని పక్కా పథకాన్ని రచించారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి శ్రీహరి రెడ్డి, మల్లికార్జురెడ్డి తమకు పరిచయం ఉన్న నత్త రామేశ్వరం గ్రామానికి చెందిన కర్రీ సాయి చంద్రారెడ్డి నీ కలిసి తమ పథకాన్ని వివరించారు. తమ పన్నాగాని అమలు చేయడానికి సాయి చంద్ర రెడ్డి ద్వారా బాపట్ల కు చెందిన 5 గురు వ్యక్తులను మాట్లాడుకున్నారు. అలాగే పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలానికి బల్లిపాడు గ్రామానికి చెందిన కాళ్ల రవితేజను డ్రైవింగ్ నిమిత్తం కిరాయికి మాట్లాడుకున్నారు. మార్టేరు ఉప సర్పంచ్ అయిన వేణుబాబు దాదాపు ప్రతిరోజు మార్టేరు శివారులో జగనన్న కాలనీలో లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలనకు తన కారులో తరచూ వెళుతుంటారు. ఈ విషయం తెలిసిన కేసులో ప్రధాన నిందితుడైన శ్రీహరి రెడ్డి పథకాన్ని అమలు చేయడానికి తాను వెళ్లకుండా ఈ నెల 6వ తేదీ సాయంత్రం తప్పుడు నెంబర్ ప్లేట్ బిగించిన స్కార్పియో కారులో మిగతా ఎనిమిది మంది నిందితులను పంపించాడు. నిందితులు తమ కారు లో ఇనప రాడ్లు , కత్తి ,ఇనప సుత్తి, కారంపొడి ప్యాకెట్లు, మంకీ క్యాప్ లను సిద్ధం చేసుకుని పోడూరు మండలం పండితవిల్లూరు శివారు కట్లమ్మ తాడి సమీపంలో కాపు కాసారు. సాయంత్రం 6 30 గంటల సమయంలో వేణుబాబు కారు మార్టేరు జగనన్న కాలనీ వైపు నుంచి పోడూరు మండలం పండితవిల్లూరి శివారు లో కట్లమ్మ తాడి వైపు వెళుతుండగా నిందితులు తమ స్కార్పియో కారును అడ్డంగా పెట్టి వేణుబాబు కారుని ఆపారు. అయితే కారులో వేణుబాబు లేరు. ఆయన డ్రైవర్ కోలాటి నవీన్ ఒక్కడే కారులో ఉన్నాడు. నిందితులు డ్రైవర్ నవీన్ ను బయటకు లాగి అతనిపై దాడి చేసి కొట్టారు. వేణు బాబు గురించి అడిగి అతనిని బెదిరించారు. దీంతో డ్రైవర్ నవీన్ వేణు బాబుకి ఫోన్ చేసి విషయం చెప్పాడు. ఆ వెంటనే దాదాపు కిలోమీటరు దూరంలో జగనన్న కాలనీలో ఉన్న వేణుబాబు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకున్నారు. అక్కడే ఉన్న నిందితులు వేణు బాబును కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించుగా ఆయన ప్రతిఘటించడంతో ఇనుపరాడ్ తో వేణు బాబు తలపై కొట్టి హత్యాయత్నం చేశారు. రోడ్డుపక్క వెళుతున్న ప్రయాణికులు, చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకోవడంతో నిందితులు తమ కారుని అక్కడే వదిలి పరారయ్యారు. తలపై తీవ్రగాయంతో ఉన్న వేణుబాబును డ్రైవర్ నవీన్ మార్టేరు లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించాడు. ఆ రోజు రాత్రి ఆయన అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భీమవరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. తనపై జరిగిన హత్యాయత్నంపై వేణుబాబు అదే రోజు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. నిందితులు వదిలి వెళ్లిన కారును ,ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో నరసాపురం డిఎస్పి పి వీరాంజనేయ రెడ్డి, పాలకొల్లు రూరల్ సీఐ కె. శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో పోడూరు ఎస్సై వై నాగలక్ష్మి ,పెనుమంట్ర ఎస్సై బి సురేంద్ర కుమార్ కేసును దర్యాప్తు చేశారు. ఘటన జరిగినప్పటి నుంచి పోలీసులను నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నెల 12వ తేదీన పోలీసులు పైన తెలిపిన 8 మంది నిందితులను తణుకు మండలం పాలి గ్రామ శివారులో ఈ కేసులో 2వ నిందితుడిగా ఉన్న మల్లికార్జున రెడ్డి కి చెందిన రేకుల షెడ్ వద్ద పోలీసులు అరెస్టు చేశారుఅరెస్టు చేసిన 8 మంది నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. పరారిలో ఉన్న 2వ నిందితుడు మల్లికార్జున రెడ్డి కోసం గాలింపు చేస్తున్నామని చెప్పారు. ఈ కేసును వేగవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడంతో డీఎస్పీ వీరాంజనేయ రెడ్డి, పాలకొల్లు రూరల్ సీఐ శ్రీనివాస్ కుమార్ ను, పోడూరు, పెనుమంట్ర ఎస్ఐలు వై నాగలక్ష్మి, బి సురేంద్ర కుమార్ లను, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను, కానిస్టేబుల్ తానింకి చింతన్న, అంగర వెంకటేశ్వరరావు లను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేస్తాం : కలెక్టర్



ప్రభాతవార్త-ఏలూరు :రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది అన్నారు.బిగురువారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో భవన నిర్మాణాలు, జల్ జీవన్ మిషన్, పారిశుధ్యం పలు అంశాలపై ద్వివేది సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వై. ప్రసన్న వెంకటేష్, పంచాయతీ రాజ్ ఎస్ ఈ జి. చంద్ర భాస్కరరెడ్డి, జెడ్పి సిఇఓ కె. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.ఆర్. అండ్ ఆర్డి ముఖ్యకార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ జిల్లాల్లో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి నిర్మాణ పనులను ఆయా శాఖాధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ప్రతి రోజు ప్రగతిని కనబరచేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఇసుక, ఇనుము అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పనులు ఆలస్యమైన చోట కాంట్రాక్టర్లతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ మంచి కార్యక్రమమని, ఈ కార్యక్రమంలో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. ఎక్కడా పెండింగ్ లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శానిటేషన్ కాంప్లెక్స్ ల నిర్మాణ పనులు, పారిశుధ్యం పనులు చురుకుగా సాగాలని, వీలైనంత త్వరగా పూర్తికావాలని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్లను కోరారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న భవన నిర్మాణాల్లో మరింత పురోగతి కనబరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష్యసాధనే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు.

# పనులను పరిశీలించిన ప్రసాదరాజు




నరసాపురం - ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన ఈ నెల 28న ఖరారు కావడంతో నరసాపురం పట్టణంలోనూ మండలంలోనూ చేపట్టిన వివిధ పనులను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు గురువారం పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణాన్ని ప్రభుత్వాసుపత్రి నిర్మాణ పనులను ఆయన చూసి కొన్ని సూచనలు చేసారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరులో 14, 15 తేదీలలో జాతీయస్థాయి ఆన్లైన్ వెబ్నార్

ప్రభాతవార్త-ఏలూరు : క్రియేటివిటి అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ ఎంటర్ప్రెనార్షిప్" అనే అంశంపై ఏలూరు జిల్లా కైకలూరు ప్రభుత్వ కళాశాలలో జాతీయ స్థాయి ఆన్లైన్ వెబ్నార్ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రఘునాధరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాలేజియేట్ ఎడ్యుకేషన్ సంయుక్త సంచాలకులు డాక్టర్ ఆర్. డేవిడ్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొంటారని ప్రిన్సిపల్ చెప్పారు. ఈ జాతీయ వెబినార్‌ను వై.వి.యన్.ఆర్. ప్రభుత్వ కళాశాలలోని కామర్స్, ఐ.క్యు.ఏ.సి. విభాగాలు, ఏలూరు సర్. సి. ఆర్. రెడ్డి అటానమస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజులపాటు "క్రియేటివిటి అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ ఎంటర్ప్రెనార్షిప్" అనే అంశం పై జరిగే జాతీయ స్థాయి సదస్సులో మంగళగిరి. ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. డేవిడ్ కుమార్, అమరావతి ఎ.పి.ఎస్.సి హెచ్.ఇ.వైస్ చైర్మన్ కె. రామమోహనరావు పాల్గొంటారు. ఈ వెబినార్ ఆన్లైన్లో జరుగుతుందని, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు మరియు డిగ్రీ, విజి విద్యార్థులందరు పాల్గొనవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. రఘునాధరెడ్డి తెలిపారు.

# బాధితులను ఆదుకోవడమే కొవ్వలి లక్ష్యం



నరసాపురం - ప్రభాతవార్త : ఆపదలోవున్నవారిని అనారోగ్యంతో బాధపడుతున్న పేదలను ఆర్థికంగా వెనుకబడి చదువుమీద జిజ్ఞాస గల విద్యార్థులను ఆదుకోవడమే కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ రామ్మోహనరావు నాయుడు లక్ష్యమని ఫౌండేషన్ ఆరంభం నుంచి ఈ కార్యక్రమాన్ని నిరంతరం అమలు జరుపుతూవున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ జయలక్ష్మి అన్నారు. స్థానిక 15వ వార్డులో పీచుపాలెం హెచ్‌పి గొడౌన్ వద్ద నివాసముంటున్న గుంటూరు వెంకట చంద్రరావు అనే వ్యక్తి వెన్నుముక విరిగి నరాలు పనిచేయక అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు తగిన సహకారం అందించి ఆదుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ సేవా దృక్పదంతో ముందుకు వెళ్లడమే ఫౌండేషన్ లక్ష్యమన్నారు. మరింతమంది దాతలు చంద్రరావును ఆదుకోవాలని కోరారు. ఆయనకు అవసరమైన వైద్య సామాగ్రిని కొంత నగదును ఇచ్చారు.

# అత్తిలిలో నాడు -నేడు భవనాలు పూర్తిచేయాలి



అత్తిలి -ప్రభాతవార్త : అత్తిలి మండలంలో కొత్తగా మంజూరైన నాడు - నేడు పథకం కింద మంజూరైన పాఠశాలలను సకాలంలో పూర్తిచేయాలని అత్తిలి ఎంపిడివో వి.వి.ఎస్ రామారావు కోరారు. స్థానిక బాలికల పాఠశాలలో నాడు-నేడు పథకంపై సమీక్ష జరిపారు. ఎస్ఎస్ఎ బి.ఇ.ఇ. బి.హెచ్ శక్తీశ్వరరావు 2వ ఫేజ్‌లో మంజూరైన పాఠశాల భవనాలను అంగన్‌వాడి వివరాలను అందించారు. మండలి విద్యాధికారి డి. శారదా జ్యోత్స్న, శ్రీనివాసరావు, ఎలిజిబెత్, ఎం. శ్రీదేవి, హెచ్ఎం విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు.

# కేసులకు లోక్ అదాలత్ కీలకం




నరసాపురం - ప్రభాతవార్త : నవంబర్ 12వ తేదీన నరసాపురంలో జాతీయలోక్ అదాలత్ జరుగుతుందని సివిల్ కేసులు రాజీ కాదగ్గ క్రిమినల్ కేసులు రాజీ చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసాపురం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ బడేమియా అన్నారు. జాతీయలోక్ అదాలత్ పై విస్తృత ప్రచారం కల్పించాలనే ఉద్దేశ్యంతో నరసాపురం మండల లక్ష్మణేశ్వరం గ్రామంలోని సెక్రటేరియట్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో వక్తలు జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకుంటే కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యర్రంశెట్టి ఫణికర్, ఉచితన్యాయసేవా కేంద్ర న్యాయవాది నారిన శ్రీనివాసరావు, రూరల్ ఎస్.ఐ. తదితరులు పాల్గొన్నారు.

# కె.వై.సి.కి డెడ్‌లైన్



అత్తిలి -ప్రభాతవార్త : మండలంలో ఈకెవైసి పూర్తి చేయించుకోవల్సిన రైతులు మూడు వేల మంది వున్నారని వీరంతా శుక్రవారం లోగా చేయించుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారి టి.కె. రాజేష్ కోరారు. రైతులు, రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి ఇన్‌చార్జి వద్ద ఈకెవైసి చేయించుకోవాలని కోరారు. ఈకెవైసి పూర్తి చేసుకున్నవారు మాత్రమే పండించిన ధాన్యాన్ని అమ్మడానికి పంట నష్టపరిహారం పొందడానికి భీమా సౌకర్యం పొందడానికి అర్హులౌతారన్నారు.

# జనసంద్రంగా మహాపాదయాత్ర..

## రెండవరోజు నిడదవోలు నియోజకవర్గంలో అమరావతి రైతుల పాదయాత్ర




ఉండ్రాజవరం,అక్టోబర్13,ప్రభాతవార్త: అమరావతి రైతుల మహాపాదయాత్ర నిడదవోలు నియోజకవర్గంలో రెండవరోజు ఉండ్రాజవరం నుండి ప్రారంభమై మునిపల్లి వరకు సాగింది. ఉండ్రాజవరం, మోర్త, ధమ్మేన్ను, వేలివెన్ను, నడిపల్లికోట, కానూరు మీదుగా మునిపల్లి చేరుకొంది. అమరావతి రైతులకు మద్దతుగా నిడదవోలు టీడీపీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషరావు సారధ్యంలో , రైతులు, స్థానిక ప్రజలు, బీజేపీ, జనసేన, వామపక్ష పార్టీల నేతలు వేలాదిగా తరలి రావడంతో పాదయాత్ర ఆద్యంతం జనసంద్రంగా మారింది. మోర్త గ్రామ రైతులు దారిపొడవునా చీరలు పరిచి రైతులకు ఘనస్వాగతం పలికారు. జమాపళ్ళు, మజ్జిగ, ఇచ్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు. వేలివెన్ను రైతులు మహాపాదయాత్రలో పాల్గొన్న రైతులకు, వారికి మద్దతుగా తరలివచ్చిన స్థానిక రైతులకు, ప్రజలకు భోజన ఏర్పాట్లు చేసారు. మహాపాదయాత్ర రైతులకు మద్దతుగా తోట సీతారామలక్ష్మి, నిమ్మల రామానాయుడు, అంగర రామ్మోహన్, శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, కోమట్లపల్లి వెంకట సుబ్బారావు, బూరుగుపల్లి శ్రీనివాస్, కొమ్మిన వెంకటేశ్వరరావు, వెలగన సూర్యారావు, సింహాద్రి రామకృష్ణ, అతికాల రామకృష్ణమ్మ(శ్రీను) గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, జనసేన, బీజేపీ, వామపక్ష నేతలు మహాపాదయాత్రలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ సురేంద్రను ఆదర్శంగా తీసుకోవాలి



వేలేరుపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త: దారిలో దొరికిన ఫోనును పోలీస్ స్టేషన్లో అందచేసిన ఆటో డ్రైవర్ ఆకులు సురేంద్ర కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని వేలేరుపాడు ఎస్సై ఆర్ శ్రీను పేర్కొన్నారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మండలంలో మేడేపల్లి కి చెందిన బల్లెం కమలాకర్ అనే వ్యక్తి రూ.20,000 రూపాయులు విలువచేసే ఒప్పో ఫోన్ ను బుధవారం పోగొట్టుకున్నాడు.అనంతరం తన ఫోన్ పోయిందంటూ వెలేరుపాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ క్రమంలో వినాయక పురంకు చెందిన ఆటో డ్రైవర్ ఆకుల సురేంద్ర కుమార్ కు దారిలో దొరికిన ఫోనును వేలేరుపాడు పోలీసులకు అప్పగించాడు. దీంతో ఎస్ఐ ఆర్ శ్రీను ఫోన్ యజమాని కమలాకర్ ను పిలిపించి ఆటో డ్రైవర్ సురేంద్ర కుమార్ చేతుల మీదుగా ఫోన్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆర్ శ్రీను మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా విలువైన వస్తువులు దొరికితే పోలీస్ స్టేషన్లో అందజేయాలని కోరారు. ఫోన్ దొరికిన వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చి అందజేసిన ఆటో డ్రైవర్ సురేంద్ర కుమార్ ను ఆయన అభినందించారు.

# చింతలపూడి పట్టణంలో ఆక్రమణలు తొలగింపు...



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 13 చింతలపూడి పట్టణంలో షాపుల ఎదురుగా సైకిళ్లు మోటార్ సైకిల్లు పెట్టుకోవడానికి కూడా మార్జిన్ లేకుండా దుకాణాల దారులు రోడ్లపైకి డ్రైనేజీ దాటి ఆక్రమిస్తున్నారంటూ కమిషనర్ రాంబాబు దృష్టికి కొంతమంది ప్రజలు తీసుకువెళ్లారు దీంతో స్పందించిన కమిషనర్ చింతలపూడి పట్టణంలో గురువారం ఉదయం నుండి చింతలపూడి నగర పంచాయతీ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీల ఆక్రమణలను తొలగించు తున్నారు

# అమరావతి పాదయాత్ర కు నిరసన సెగ




ఉండ్రాజవరం, అక్టోబర్13, ప్రభాతవార్త: తూర్పుగోదావరి జిల్లాకు చేరుకున్న అమరావతి రైతుల మహపాదయాత్రకు ప్రారంభంలోనే నిరసన సెగలు తాకాయి. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఇంటి వద్ద వైసీపీ మద్దతుదారులు పాదయాత్రకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నల్లబెలూన్లు ఎగరవేశారు. పోలీసులు అడ్డుకొని నిరసన తెలియ చేస్తున్న వారిని సుబ్బారావు ఇంట్లోకి నెట్టివేసి గేట్లు మూసివేసి పాదయాత్రను ముందుకు సాగించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఒక్క హైదరాబాద్ ను అభివృద్ధి చేయడం వలనే రాష్ట్ర విభజనకు గురికావడం జరిగిందన్నారు. అటువంటి తప్పు మరోసారి జరిగకుండా, రేపటి తరం పిల్లల భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్రంలో రైతుకు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం గతంలో ఎప్పుడు జరగలేదన్నారు. ఉండ్రాజవరం పక్కనే ఉన్న కాల్దారి గ్రామంలో రైతులు ఉద్యమం చేస్తుంటే ఇద్దరు రైతులను కాల్చి చంపిన ఘనత చంద్రబాబు దన్నారు. భానిరాబాగ్ ఘటన ఈ రోజుకు ప్రజలు మర్చిపోలేదన్నారు. మేము అమరావతి రైతులకు వ్యతిరేకం కాదని రాష్ట్రం అంతా బాగుండాలి అందులో అమరావతి ఉండాలన్నారు. అంతే కానీ అమరావతిలో మేము మాత్రమే బాగుండాలి, రాష్ట్రం ఏదైనా పర్వాలేదని టీడీపీ వాళ్ళు చేయించే ఫేక్ యాత్రలకు తప్పనిసరిగా నిరసనలు తెలియచేస్తామన్నారు.


# మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత

## - ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు




నిడమర్రు, అక్టోబరు 12, ప్రభాతవార్త: గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం వెల్లమిల్లి గ్రామంలో రూ.40లక్షల అంచనాతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ రహదారులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారన్నారు. రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశించడం జరిగిందన్నారు. రోడ్డు పనులకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. బాదంపూడి నుంచి తెలికిచర్ల వయా వెల్లమిల్లి రోడ్డు రూ.4.40కోట్లతో మంజూరు చేయించిన ఎమ్మెల్యే వాసుబాబుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ కృష్ణకుమారి దంపతులను ఘనంగా సన్మానం




లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 13 విజయవాడలో ముదిరాజ్ రాష్ట్ర ఐఖ్యవేధిక కార్యక్రమం గురువారం అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ముదిరాజ్ సంఘం చైర్మన్ నారాయణ గారు,గౌ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు విడుదల. రజిని గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి లింగపాలెం మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ గుర్రాల.కృష్ణ కుమారిసత్యనారాయణ గారిని ఘనంగా సన్మానించారు.


# తండాను మరిపిస్తున్న వార్డు లు మురుగు లోనే జీవనం



తాళ్లపూడి అక్టోబర్13 (ప్రభాత వార్త) : అదేమీ కొండ ప్రాంతం లో ఉన్న తండా కాదు. గ్రామంలో ఒక భాగమే అయినా ఆ ప్రాంతంలో పారిశుధ్యం కానీ ఆరోగ్యం కానీ వారికి దూరమే. వేగేశ్వరపురం గ్రామపంచాయతీలో ఒకటో వార్డులో ఎస్సీ కాలనీ లో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితి ఇది. వాడుకునే మంచినీరు పొందటం ఎంత కష్టమో, అలాగే వాడుకున్న నీరు బయటకు పోవడం మరింత కష్టం. ఆ ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్లు నడవడానికి కన్నా, మురుగునీరు పోవడానికి, బట్టలుతుక్కోవటానికి, ఉపయోగపడుతున్నాయి. మురుగు నీరు వెళ్లే డ్రైన్ పై ఆక్రమణలు , మురిగిపోయే మార్గం లెక పోవటాలు ప్రధాన కారణంగా ఉన్నాయి. మురుగు వెళ్లే దారిలో ఆవాసం లేని కొంతమంది నివాసాలు ఏర్పాటు చేసుకోవడం మురుగునీరు పోవటానికి ప్రతిబంధకంగా ఉన్నది. పంచాయితీ అప్పుడప్పుడు వచ్చి శుభ్రం చేయటమే తప్ప సంపూర్ణ పారిశుధ్యం అక్కడ జరగనే జరగదు. డ్రైన్లలో తీసిన తుక్కు అక్కడే వదిలేస్తారని తిరిగి అది డ్రైన్ లోనే చేరుతుందని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. రెండు ప్రాంతాల్లో స్థల యజమానులు లేక రోడ్డు కంటే పల్లంగా ఉండి మురుగునీరు చేరి పాములకు దోమలకు ఆవాసంగా మారిందని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. స్వంత కుళాయిలు నేల కంటే కిందకు ఉంటాయి. మురుగునీరు ఇంటి ఆవరణ కంటే ఎత్తుగా ప్రవహిస్తుంది. ఈ ఇబ్బందుల నుండి తమను బయట పడేయండి మహాప్రభో అని ఆ ప్రాంత వాసులు కోరుకుంటున్నారు. ఓట్లకు తప్ప తమ దగ్గరకు ఏ నాయకుడు రావటం లేదని వారు వాపోయారు. ఇప్పుడున్న పరిస్థితుల్లోనే మరికొన్నాళ్లు జీవిస్తే తమ ఆరోగ్యాలు మరింత క్షీణించే పరిస్థితి ఉందని భయ పడుతున్నారు.ఇప్పటికే జ్వరాలు బారిన పడుతున్నామని పలువురు మహిళలు వాపోయారు. అధికారులు తక్షణం స్పందించి ఆక్రమణలు తొలగించి మురుగునీరు బయటికి పంపాల్సిన స్థితి ఎంతైనా ఉంది.

# కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ అక్టోబర్ 27న జిల్లాకు రాక





భీమవరం: అక్టోబర్ 13 (ప్రభాతవార్త ) : గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి అక్టోబర్ 27న నరసాపురం మండలం పెద్దమైనవాని లంక (పి.ఎం లంక)కు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ రాక సందర్భంగా ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దాదాపు రెండు గంటలు ఆర్థిక శాఖ మంత్రి కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యంగా డిజిటల్ భవనం పరిశీలన, మత్స్యకారుల కుటుంబాలు, డ్వాక్రా గ్రూపులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటనకు అన్ని విధాల సిద్ధంగా ఉండడంతో పాటు, కార్యక్రమం విజయవంతానికి అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి.మురళి, నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ రవికుమార్, పిడి డిఆర్డీఏ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఆర్ అండ్ బి డి.ఈ ఎస్.లోకేశ్వరరావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్ వి వి రమణ, జిల్లా పరిషత్, మత్స్యశాఖ, నరసాపురం ఎంపీడీవో, నరసాపురం మున్సిపల్ కమిషనర్, డిపిఓ తదితరులు పాల్గొన్నారు

# పరిమితి మేరకే పొగాకు పండించాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : టుబాకో బోర్డు 2022-23వ సంవత్సరంలో పంట కాలానికి ఎన్ఎల్ఎస్ ప్రాంతానికి 49.31 మిలియన్ కిలోల వర్జీనియా పొగాకు పంటను నిర్దేశించారని జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం-1 పొగాకు రైతులకు పొగాకు ఉత్పత్తి నియంత్రణపై టుబాకో బోర్డు రూపొందించిన సూచనలు పాటించాలని వేలం కేంద్రం నిర్వహణాధికారి బి.శ్రీహరి అన్నారు. జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రం పరిధిలోని అక్కంపేటలో గురువారం వర్జీనియా పొగాకు ఉత్పత్తి నియంత్రణపై పొగాకు రైతులకు సూచనలు, సలహాలివ్వడానికి రైతు సదస్సు జరిగింది. టుబాకో బోర్డు రూపొందించిన అంశాలను ఏఎస్.శ్రీహరి, సీనియర్ గ్రేడింగ్ అధికారి కె.సుధీర్, ఐటీసీ మేనేజర్ పి.వెంకటేష్, జిపిఐ ప్రతినిధి రవి, పిఎస్ఎస్ ప్రతినిధి నాగేంద్ర, టుబాకో బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

# బీవీఆర్ మరెన్నో పదవులు అలంకరించాలి




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** వైసీపీ సీనియర్ నాయకుడు, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరి మరెన్నో పదవులు అలంకరించి పార్టీ విజయానికి కృషి చేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. జంగారెడ్డిగూడెంలోని మున్సిపల్ కౌన్సిలర్ మానవత రమణమూర్తి కార్యాలయం వద్ద గురువారం బీవీఆర్ చౌదరి పుట్టిన రోజు వేడుక నిర్వహించారు. మానవత రమణమూర్తి, చింతా అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథులుగా జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, మండవల్లి సోంబాబు, పిపిఎన్.చంద్రరావు, కనమతరెడ్డి బాబూరావు, మేడవరపు విద్యాసాగర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, ఏఎంసీ వైస్‌చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, తాడువాయి, వేగవరం, తిరుమలాపురం సొసైటీల ప్రెసిడెంట్లు వీరంకి సత్యనారాయణ, రాఘవరాజు ఆదివిష్ణు, అన్నవరం, సొసైటీ డైరెక్టర్ చిప్పాడ వెంకన్న, కౌన్సిలర్లు సంకు సురేష్, నేకూరి కిషోర్, దొంతు మాధవ్, ఉగ్గం ప్రసాద్, కనుమూరి లావణ్య, తడికమళ్ళ మురళ, ఎల్‌వీఆర్, కఠారి వాసు, బిలాల్ మసీదు కమిటి ప్రెసిడెంట్ షేక్ జిలానీ, నాయకులు గూడపాటి రాధాకృష్ణ, కాసర నాగవెంకటరెడ్డి, కర్పూరం గుప్తా, కొయ్య లీలాధర్‌రెడ్డి, ఉప్పల గంగాధర్, మేకా సుబ్రహ్మణ్యం, పెసరగంటి త్రిమూర్తులు తదితరులు పాల్గొని బీవీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జరిగిన అభినందన సభకు కృతజ్ఞతలు తెలియపరుస్తూ బీవీఆర్ పార్టీ కోసం కష్టపడిన నాయకులకు పదవులు పొందడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# నేడు అద్దేపల్లి కళాశాల స్వర్ణోత్సవం

పాలకొల్లు - ప్రభాతవార్త : జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచిన అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు శుక్రవారం ప్రారంభమౌతాయి. గజల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. పూర్వ విద్యార్థులు స్వర్ణోత్సవాలకు మూల స్థంభాలుగా నిలిచారు. చలసాని శ్రీనివాస్ అధ్యక్షతన కళాశాల అభివృద్ధి పురోగతిపై సదస్సు జరుగుతుంది. అధ్యాపకులకు సత్కారం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. రథచక్రాల నాటిక, ఊ... అంటావా ఊఊ..అంటావా స్కిట్ ప్రదర్శన, కాలేజి ఫ్రండ్స్ స్కిట్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు భారీగా ఏర్పాటుచేసారు. పలువురు వి.ఐ.పిలు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆహ్వానాలు పంపారు.

# ఆంధ్రప్రదేశ్‌ను జగన్ జీరో చేసారు

నరసాపురం - ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు తెలంగాణాను ఇటు ఆంధ్రాను కూడా అప్పటి నాయకులు ఎంతో అభివృద్ధి చేసారని ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు హైదరాబాద్‌ను ప్రపంచం దృష్టిలో నిలిపి ఐటిలో నంబర్‌వన్ చేసారని రాష్ట్రం విడిపోయాక ఆయన అమరావతిని కూడా అంతటి గొప్పస్థానంలో ఉంచాలని ఎంతో తహతహతో అభివృద్ధి చేసారని ముఖ్యమంత్రిగా జగన్ వచ్చి ఈ మూడేళ్లల్లో సంపూర్ణ సున్నాగా మార్చారని జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి విమర్శించారు. పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రాంతాల మధ్య కులాల మధ్య జగన్ చిచ్చుపెడుతున్నారన్నారు. సమావేశంలో తిరుమాని శశీదేవి, కన్నెగంటి కళ, వేగేశ్న అనంతలక్ష్మి, గుగ్గిలపు శ్రీదేవి, వల్లూరి మాధురి, యలమాటి ప్రసన్న లక్ష్మి, అరుణకుమారి, పెమ్మాడి శశి తదితరులు మాట్లాడారు. అమరావతి ఉద్యమం జయప్రదం కావడంతో దానిని అణిచివేసేందుకు వైకాపా ప్రభుత్వం అనేక విధాలుగా కుట్రలు చేస్తుందని వారు విమర్శించారు.

# కోపరేటివ్ సొసైటీ కి ఎన్నికలు



అమలాపురం, అక్టోబరు13,ప్రభాతవార్త : అమలాపురం పళ్ళ వెంకట్రావు కోపరేటివ్ సొసైటీ కి ఎన్నికలు గురువారం జరిగాయి. ప్రెసిడెంటుగా పళ్ళ నానాజీ,వైస్ ప్రెసిడెంట్ గా కుచ్చర్లపాటి రామకృష్ణ రాజు,డైరెక్టర్లుగా సుంకర స్వామి నాయుడు, వెలంకాయల బైరవ మూర్తి (బాబి ) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గాన్ని పలువురు నేతలు అభినందించారు.

# సంక్షేమం దిశగా పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే చంటిబాబు




గండేపల్లి అక్టోబర్ 12 (ప్రభాతవార్త): జడ్ రాగంపేట లో గడపగడపకు మన ప్రభుత్వ%శీ% కార్యక్రమ%శీ% మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ సర్పంచ్ కందుల చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన అన్నారు.వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు తెలియజేస్తున్నామని, ఎటువంటి అవినీతి లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందిస్తున్నామన్నారు.మన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల్లోనే భాగంగా అన్నిపథకాలుఅందజేస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు పథకాలు అందిస్తున్నామని,గ్రామ సచివాలయాల ప్రవేశపెట్టిన ఘనత మన వైయస్సార్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ ప్రభుత్వం వని చేస్తుందన్నారు. ప్రజలు ఆదరించే పార్టీని గెలిపించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చలగళ్ళ దొరబాబు,జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపీపీ కుంచె రాజా, ఏఎంసీ చైర్మన్ జనపరెడ్డి హిమ శైలజ బాబు, ఎంపీపీలు అత్తులూరి నాగబాబు, తోట రవి,ఓబిన్ని వీరబాబు,అడబాల ఆంజనేయులు, మద్ధిపట్ల రామకృష్ణ , జాస్తి వసంత్,దోమ్మ శ్రీను, అవసరాల పార్థసారథి,ఎంపీడీవో రామన్,ఈవోపీఆర్డి మూర్తి,పంచాయతీ కార్యదర్శి తరంగణి,వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 21 మారేడుమిల్లి లో జాబ్ మేళా

రాజవొమ్మంగి అక్టోబర్ 13, ప్రభాతవార్త: మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాజవొమ్మంగి సిఐ తొర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్ తెలిపారు. 18 సం. నుండి 35 సం..లోపు వయస్సు కలిగిన పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన వారు అన్ని ధ్రువపత్రాలతో హాజరు కావాలని అన్నారు. నెలకు 10 వేల రూ.30 వేల వరకూ జీతం పొందే ప్రైవేట్ ఉపాధి అవకాశాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చెత్తను సేకరించే ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం అక్టోబర్13, ప్రభాతవార్త: యానాం నియోజకవర్గం యానాంలో ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే ఎలక్ట్రికల్ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ .ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించాలని దృఢసంకల్పంతో హెచ్ఆర్ స్క్వేర్ పారిశుధ్య సంస్థ ద్వారా 10 నూతన పారిశుద్ధ్య ఎలక్ట్రికల్ వాహనాలను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పరిపాలనాధికారి ఆమెన్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు.ఈ వాహనాల ద్వారా 14 వార్డులలో ప్రతి ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించనున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ స్క్వేర్ ప్రతినిధులు,చెక్కల అరుణ్ కుమార్ నామా రాజు, సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## అంధులకు రేడియోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి



యానాం అక్టోబర్13,ప్రభాత వార్త: యానం నియోజకవర్గం యానం సాంఘీక సంక్షేమశాఖ ద్వారా ఏర్పాటు చేసిన రేడియో లను అంధులకు యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పంపిణీ చేశారు. స్థానిక సర్వశిక్ష అభియాన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో పరిపాలనాధికారి అమన్ శర్మ సమక్షంలో ఎంపిక చేసిన ఆయా అంధులకు రేడియోలను అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘీక సంక్షేమశాఖ అధికారి రెయ్యా శ్రీను, అంగన్వాడి టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సీఎం జగన్మోహన్ రెడ్డిప్రభుత్వం కృషి



ఆత్రేయపురం, అక్టోబర్ 13( ప్రభాతవార్త) : సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్,పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఘన గడపగడపకు పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను వివరించారు. ఆయన ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి యువ నేతగా విద్య వైద్య రంగాల అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి కుటుంబానికి ప్రత్యక్షంగా నగదును ఆర్థిక సాయంగా అందజేశారని అన్నారు. అలాగే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి, పారిశ్రామికంగా అనువైన వాతావరణాన్ని కల్పించారని అన్నారు. గ్రామాలలో ప్రజలు ఈ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆత్రేయపురం మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ కనుమూరి శ్రీను రాజు, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కొన్ని శ్యామ్సన్, కోమలి సత్యనారాయణ, జంపన సుబ్బరాజు, పేర్చర్ల కృష్ణంరాజు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆక్వా మేతల ధరలు తగ్గింపు నిర్ణయం పై హర్షం.



అల్లవరం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త): అమరావతిలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, రాష్ట్ర మంత్రి సిదిరి అప్పలరాజు, ఫిషరీస్ కమిషనర్ కన్నబాబు, సదా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, ఎక్స్పోర్టర్స్, ఫీడ్ మ్యానుఫ్యాక్చర్, రైతు ప్రతినిధులు సమావేశంలో ఇటీవల పెరిగిన మేతల ధరలు తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం పై డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆక్వా రైతు సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పెరిగిన మేత ధరలు తగ్గించడంతో పాటు 100 కౌంట్ రొయ్యలకు 240 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించి అమలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి ఆక్వా రైతు సంఘ నాయకులు దెందుకు , యాళ్ల వెంకటానందం , వేగిరాజు రాంబాబు రాజు పాల్గొన్నారు.

# గంజాయి రవాణాపై పోలీసులు దాడి

## రూ.9 లక్షల విలువ చేసే గంజాయి, మారుతి షిఫ్ట్ కారు స్వాధీనం



జగ్గంపేట (గండేపల్లి)అక్టోబర్ 13( ప్రభాతవార్త): అక్రమంగా గంజాయి రవాణా అవుతున్నట్లు పోలీసులకు వచ్చినా ముందస్తు సమాచారం మేరకు జగ్గంపేట ఇన్చార్జి ఎస్ఐ తిరుపతిరావు తమ సిబ్బందితో జగ్గంపేట మండలం గుర్రపాలెం రోడ్డు లో పుష్కరకాలం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించగా మారుతి స్విఫ్ట్ డిజైర్ కారులో 185.02 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సూర్య అప్పారావు తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీగా ఎం రవీంద్రనాథ్ బాబు బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల రవాణాపై ఉక్కు పాదం మోపడం జరిగిందన్నారు. దీంతో జిల్లాలో గంజాయి రవాణాకు తావు లేకుండా విస్తృతంగా దాడులు నిర్వహించి, గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేయడం జరిగిందన్నారు. గురువారం అక్రమంగా గంజాయి రావణ అవుతుందని పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో %వీ౨46ఔ%5788 నెంబర్ గల కారును తనిఖీ చేయగా అందులో 9 గోనెసంచుల్లో 185.02 కేజీల గంజాయి పట్టు పడడం జరిగిందన్నారు. కారులో గంజాయి అక్కమ్మ రవాణా చేస్తున్న మహారాష్ట్రకు చెందిన షేక్ హుస్సేన్ ఆలీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందన్నారు. మహారాష్ట్రకు చెందిన బాలు, రూక్సార్ షైక్(దేవి) అనేవారు విశాఖ ఏజెన్సీలో ఒక వ్యక్తి ద్వారా గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలు చేసి మహారాష్ట్రలో ఎక్కువ ధరకు అమ్మి లాభాలు సంపాదించుకోవచ్చనే ఆశతో భాను దాస్ అనే వ్యక్తితో మహారాష్ట్రకు గంజాయి కారులో ఒక వ్యక్తి తీసుకొని బయలుదేరాడని మిగిలిన నలుగురు ట్రైన్లో మహారాష్ట్రకు వెళు తుండగా గంజాయి తరలిస్తున్న కార్ డ్రైవర్ షేక్ హుస్సేన్ కి జగ్గంపేట సమీపంలోకి వచ్చేసరికి అనారోగ్యం కారణంగా కిడ్నీలో నొప్పి రావడంతో కారు పక్కకు నిలుపుదల చేసి అనుమానాదస్పదంగా ఉండడంతో పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు తనిఖీ చేయగా అందులో గంజాయి పట్టుబడినట్లు సీఐ తెలిపారు. ఈ కేసులో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని మిగిలిన ఐదుగురు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.ఈ మీడియా సమావేశంలో జగ్గంపేట ఇన్చార్జి, కిర్లంపూడి ఎస్సై తిరుపతిరావు పాల్గొన్నారు.

## వ్యర్థాలను బయటకు వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : జనసేన





అయినవిల్లి ,అక్టోబర్13 ( ప్రభాత వార్త ) : రొయ్యల ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాలను బయటకు వదలకుండా యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోలని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పోతుకర్రు , క్రాప, మాగం , కె జగన్నాధపురం గ్రామాల ప్రజలతో ఆ పార్టీ నాయకులు పైబోడి వెంకన్న బాబు సమక్షంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామస్థులు మాట్లాడుతూ పోతుకుర్రు గ్రామంలో రొయ్యల ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాలను పంట కాలువలోకి , మురుగు డ్రైనేజీలలోకి వదలడం వల్ల వచ్చే విపరీతమైన దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇప్పటికైనా రొయ్యల ఫ్యాక్టరీ యాజమాన్యం నిరంకుశ ధోరణిని వీడి ప్రజల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆయా గ్రామాల ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉండి ఫ్యాక్టరీ యాజమాన్యం ఆగడాలను ఎండగట్టి ప్రజల పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మద్దా చంటిబాబు , విలస ఎంపిటిసి ఈశ్వరి రాంబాబు , పడాల గిరి , కర్రి లక్ష్మణ్ , గోకరకొండ సత్యనారాయణ , సిక్కం సత్యనారాయణ , గంజి వీరన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## డి.ఎఫ్.ఓ సాయిబాబా ఆధ్వర్యంలో భారిస్ధాయిలో అక్రమ కలప పట్టివేత



మోతుగూడెం ప్రభాతవార్త అక్టోబరు:13 : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవి అధికారి (డి.ఎఫ్.ఓ) వి.సాయిబాబా వారి ఆధ్వర్యంలో మోతుగూడెం గ్రామంలో గురువారం ఉదయం కార్పేంటర్ షెడ్లపై ఇల్లపై తన సిబ్బంది తో మెరుపుదాడులు నిర్వహించారు. తనకు వచ్చిన సమాచారం ప్రకారం రేంజ్ సిబ్బంది అందరిని అప్రమత్తం చేసి మోతుగూడెం గ్రామంలో వున్న ఎనిమిది కార్పెంటర్ల షెడ్లలో మరియు షెడ్లు ప్రక్క ప్రక్కన వున్న ఇల్లు గ్రామా చివరానున్న ప్రదేశాలలో గొప్యంగా బద్రపరచిన కలపను స్వాదినం చేసుకుని మోతుగూడెం రేంజ్ ఆఫీసుకు తలించుకెళ్లారు. డి.ఎఫ్ ఓ తెలిపిన వివరాల ప్రకారమగా పట్టుబడిన కలప తయారైన మంచాలు సోపా సెట్లు మరియు విడిభాగాల సైజుల రూపంలో,మరియు బారిగా వున్న టేకు దుంగలు సైజులుగా వున్నాయన్నరు.ఇందులో టేకు సైజులు 47 నెంబర్స్ 0.490 సి.యం.టి, టేకు రౌండ్స్ 13 నెంబర్స్ 0.592 రోజ్ ఉడ్ (జిట్రేగి) 51 నెంబర్స్ 0.860 సి.యం.టి లుగా కొలతలు గా వచ్చినవని సుమారు గా అన్ని కలిపి( 2.5) సిం.యం.టిలు గా లెక్క కట్టినట్లు వాటివిలువ ప్రభుత్వ లెక్కల ప్రకారంగా లక్షా ఎనభై వేలు రుపాయలు గా వుంటుందన్నారు. కార్పెంటర్లు వేలంపాట ద్వారా టేకు కలపను కొనుగోలు చేసి వస్తువుల తయారు చేసుకొవాలి కాని ఇందుకు విరుద్దంగా అటవి చట్టాలను వారు ఉల్లంఘించి అడవిలో వున్న టేకు చెట్లను నరికి షెడ్లకు పట్టుకొచ్చి అక్రమ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తిసుకుంటామని హెచ్చరించారు. గతంలో కుడా బారిగా అక్రమ కలప ఇక్కడ పట్టుకొన్న సంఘటన నెలకొన్న సందర్భం వుంది. మరలా ఇప్పుడు అదేస్ధాయిలో ఇక్కడ పట్టుబడిందన్నరు. ఈ కార్యక్రమం లో రేంజ్ అటవి క్షేత్రాధికారి. కొండలరావు డి.ఆర్వోఓ సత్యనారాయణ రాజు సెక్షన్ అదికారి.చంద్రశేఖర్ విజయ్ కుమార్ ఎఫ్.బి.ఓ.లు వెంకట్ రావు రామదాసు రాజమ్మా సరిత కుమారి క్యాంప్ సహయకులు తదితరులు పాల్గొన్నారు.






## గుర్రం ఆదినారాయణ లేని లోటు తీర్చలేనిది - గ్రంధి బాబ్జి

కాకినాడ సిటీ , అక్టోబర్ 13 (ప్రభాత వార్త): కిరాణా, డ్రై ఫ్రూట్ రంగం లోనూ, ఏడిబుల్ ఆయిల్ డిస్ట్రిబ్యూటర్ గాను కాకినాడ పట్టణం లో అగ్రగామిగా ఉంటు తనదైన ప్రత్యేకత చాటుకున్న ప్రముఖ కిరాణా వ్యాపారి గుర్రం ఆదినారాయణ లేని లోటు తీర్చలేనిది అని ఏడిబుల్ ఆయిల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గ్రంది బాబ్జి పెర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గుర్రం ఆదినారాయణ అండ్ కో పేరుతో కిరాణా వ్యాపారం నిర్వహించి వర్తక సంఘం వ్యవస్థాపకులు, అధ్యక్షులు గా బాధ్యతలు చేపట్టి ఆర్య వైశ్యు ల సేవా సంఘాలకు పలు సేవలు చేసేవారని కాకినాడ రిటైల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నూలు పూర్ణచంద్రకుమార్ తెలిపారు.నలభై సంవత్సరాలు గా మార్కెట్లో ప్రజల చేత మన్ననలు పొందిన పలు కంపెనీలు ,బాంబినో,అమూల్, స్వస్తిక్, జెమిని,రుచి, సన్ డ్రాప్ ఆయిల్స్ కంపెనీలతో ఇప్పటికీ సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నారన్నారు. తులసి డ్రై ఫ్రూట్స్, చిరుధాన్యాల ఏజెన్సీలను నిర్విరామంగా సరఫరా చేస్తూ తనదైన ప్రత్యేకతను చాటుకున్నారు.వారి కుమారుడు గుర్రం సత్యనారాయణ కుటుంబ సభ్యులను పలువురు ప్రముఖ వ్యాపారస్తులు రాజకీయ నాయకులు ఓదార్చారు. .ఈ కార్యక్రమంలో శ్రీకాకొలపు సాయిరాం,నరేష్,తాళ్లూరి బాబురావు,పచ్చిపులుసు వెంకన్న బాబు,గ్రంధి రంగారావు, పెనుగొండ హనుమంతరావు, బాంబినో రీజినల్ సేల్స్ మేనేజర్ కే కామేశ్వరరావు, గోపి,సూరిబాబు, రమేష్, సత్యవేణి, లక్ష్మణరావు, మాధవరపు సత్యనారాయణ, లక్ష్మి, రాజా, మల్లిబాబు, సతీష్, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps